మనసెరిగిన వాడు మా దేవుడు శ్రీ రాముడు

మధుర మధుర తర శుభ నాముడు.... గుణ ధాముడు ॥ మనసెరిగిన ॥

ఎరిగిన వారికి ఎదలో వున్నాడు ఎరుగని వారికి ఎదుటే వున్నాడు

మానవుడై పుట్టి మాధవుడై నాడు ఆ.........ఆ..........ఆ........

తలచిన వారికి తారక నాముడు పిలిచిన పలికే చెలికాడు కైదోడు కొలువై వున్నాడు

కోదండ రాముడు మనతోడుగా నీడగా రఘు రాముడు ॥ మనసెరిగిన ॥

కరకు బోయను ఆది కవిని చేసిన పేరు గరళ కంఠుని నోట తరలి వచ్చిన పేరు

ఇహ పర సాధనకు ఇగమైన పేరు శబరి ఎంగిలి గంగ తానమాడిన పేరు

హనుమ ఎదలో భక్తి ఇనుమడించిన పేరు రామ రామ అంటే కామితమే తీరు

కలకాలము మము కాపాడు పేరు

మనసెరిగినవాడు మా దేవుడూ.. శ్రీరాముడూ.. మధుర మధుర తర శుభనాముడూ..

www.telugulyrics.org



Contributed By: Surekha Sravan Kumar Mamidala